






వై.ఎస్.ఆర్ జిల్లా..

👉 పోలీసుల సేవలు అజరామరం..స్ఫూర్తిదాయకం

👉 దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయం

కడప అక్టోబర్ 21: శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని నాల్గవ జిల్లా అదనపు న్యాయమూర్తి మరియు జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ దీనా బాబు గారు  కొనియాడారు. ప్రజల ధన,మాన,ప్రాణాల ను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. శనివారం నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పెరేడ్ కు జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారితో పాటు,  జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ దీనా బాబు గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్.పి గార్లు పుష్పగుచ్చాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ దీనా బాబు గారు మాట్లాడుతూ పోలీసు యూనిఫార్మ్ కు సమాజంలో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు.  దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్ళు వంటివని, కళ్ళు బాగున్నపుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. సైనికులు దేశ సరిహద్దుల్లో, పోలీసులు దేశంలోని అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకై పోరాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారన్నారు. ఐ.టి.బి.పి,

బి.ఎస్.ఎఫ్ దళాలు ఏర్పాటు చేయకముందు పోలీసులే సరిహద్దుల వద్ద భద్రతను పర్యవేక్షించే వారని, అనంతర కాలంలో ఐ.టి.బి.పి, బి.ఎస్.ఎఫ్ తదితర పారా మిలిటరీ బలగాలు ఏర్పాటు చేశారన్నారు. కరోనా సమయంలో ప్రజలను కట్టడి చేసి వారి ప్రాణాలను కాపాడారని కొనియాడారు. దేశంలో తమ బాధ్యతను నెరవేర్చే క్రమంలో 38 వేల మంది పోలీసులు ప్రాణాలు అర్పించారన్నారు. క్రిమినల్ జస్టిస్ సిస్టం లో  పోలీసు శాఖ పాత్ర అమోఘమన్నారు.

జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్ధ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, 1959 , అక్టోబర్ 21 న లడఖ్ లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన  చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజలు సాధారణంగా ఆర్మీ, పారా మిలిటరీ లలో అంతిమ త్యాగం ఉంటుందని అనుకుంటారని, కానీ వాస్తవంగా పోలీసులే ఎక్కువ సంఖ్యలో అమరులవుతారని పేర్కొన్నారు. దేశ రక్షణలో పోలీసుల పాత్ర పై ప్రజలకు స్పష్టత లేదని, ట్రాఫిక్, సమీప పోలీస్ స్టేషన్ లో పోలీసు వ్యవస్థ వరకే అనుకుంటారని, కానీ దేశ భద్రతకు సంబంధించి లీడ్ రోల్ పోషించేది కూడా పోలీసే అని గుర్తుంచుకోవాలన్నారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ క్యాంపైన్ పూర్తిస్థాయిలో ఒక్కో సమస్యను అంతమొందించేలా కృషి చేసి లక్ష్య సాధన చేసి రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ దేశంలోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. భార్య భర్త గొడవల నుండి బార్డర్ లో పోరాడే వరకూ పోలీసుల పాత్ర ఉంటుందన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్నిగుర్తిస్తూ ఈ రోజు అమరవీరుల దినం రోజు స్మరించుకుంటున్నామన్నారు. కోవిడ్, ఇతరత్రా విపత్కర పరిస్థితులను సమర్ధంగా ఎదుర్కోగలిగామన్నారు. పండుగల సమయాల్లో అందరు ఇళ్లలో ఉంటె పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని, నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా లోతుగా అలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్.పి గారు కోరారు. ఈ ఏడాది కాలంలో జిల్లాలో 6 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. అందించిన సేవలకు పోలీసు శాఖ ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో భాగంగా జిల్లా లో విధినిర్వహణలో అమరులైన పోలీసు, హోమ్ గార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందచేశారు. వారి కుటుంబ యోగక్షేమాలను జిల్లా ఎస్.పి గారు అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉంటామని, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చన్నారు.

*ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించి తిలకించిన గౌ. జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి:

పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీసు శాఖ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, సాధించిన విజయాలకు సంబంధించిన ఛాయా చిత్రాలతో కూడిన ప్రదర్శనను

ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు దగ్గరుండి ఒక్కో ఛాయా చిత్రంకు సంబంధించి వివరాలను విశదీకరించారు.

పోలీసులు వినియోగించే ఆయుధాల ప్రదర్శన 'ఓపెన్ హౌస్' ను తిలకించిన నాల్గవ జిల్లా అదనపు న్యాయమూర్తి మరియు జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి దీనా బాబు గారు :

పోలీసులు వినియోగించే ఆయుధాలు, సామాగ్రి ప్రదర్శన 'ఓపెన్ హౌస్' ఏర్పాటు చేశారు. బాంబుడిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్,, ఆయుధాల – విడి భాగాల సమాచారం గురించి ( ఎకె 47 , విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనేడ్, ఫోరెన్సిక్ , ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ తదితర విషయాల గురించి జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి. హెచ్. ఎఫ్ సెట్, రోబో డ్రెస్, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పో జల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ ( DSMD ), టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను ప్రదర్శనలో ఉంచారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీసు జాగిలాలు రూబీ, డయానా:

ప్రదర్శనలో నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందంలో ఇటీవల నూతనంగా చేరిన డయానా, రూబీ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు జాగిలాల గురించి జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తికి వివరించారు. నేర పరిశోధనలో, వి.ఐ.పి ల రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి ప్రవీణ్ కుమార్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైల రెడ్డి, ఆనంద్, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అసోసియేషన్ సభ్యులు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.